ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.06.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. డీప్ సీ మిషన్ చేపట్టే ఆరవ దేశంగా భారత్ త్వరలో ఆవిర్భవిస్తుందని భూ విజ్ఞాన శాస్త్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఈ మిషన్ సముద్రం లోతుల్లో జీవ , ఖనిజ వ్యవస్థలను శోధిస్తుంది.

2. నరేంద్ర మోదీ ప్రభుత్వం సృజనాత్మక పద్ధతులను అనుసరించి ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తుందనీ కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు.

3. నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగితే బాధ్యులైన అధికారులను విడిచిపెట్టేది లేదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

4. భారత్ , సౌత్ ఆఫ్రికా మహిళా క్రికెట్ జట్ల మధ్య తొలి వన్ డే మ్యాచ్ లో భారత్ 143 పరుగుల తేడాతో గెలుపొందింది.

DEEP SEA MISSION:

సముద్రం లోతుల్లో జీవ, ఖనిజ వ్యవస్థలను కనుగొనే deep sea mission ప్రారంభించే ఆరవ దేశంగా భారత్ త్వరలో ఆవిర్భవిస్తుందని భూ విజ్ఞాన శాస్త్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను చర్చించేందుకు న్యూఢిల్లీలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి, Deep Sea missionలో ప్రగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సముద్రం పైన జీవనోపాధి కోసం ఆధారపడే వారికి సాధికారత కల్పించేందుకు blue ఎకానమీ సాధించాలని ఆయన అన్నారు. సముద్రం లోతుల్లోకి యాత్ర కేవలం ఖనిజాల అన్వేషణ కోసమే కాదనీ , సముద్ర జీవ పర్యావరణ వ్యవస్థలను పరిశీలించి ,

వాటి పరిరక్షణకు, వాతావరణంలో మార్పులకు పరిష్కారాలు కనుగొనడం కూడా అని మంత్రి చెప్పారు. భారత్ త్వరలో చారిత్రాత్మకమైన deep sea mission ద్వారా సముద్ర గర్భంలోకి ముగ్గురు సిబ్బందితో ఒక జలాంతర్గామిని పంపనున్నది. ప్రస్తుతం అమెరికా Russia, China, France, Japan ఇప్పటికే సముద్ర గర్భంలోకి మానవ సహిత యాత్రలు పంపాయి. ప్రధానమంత్రి శాస్త్ర, సాంకేతిక సృజనాత్మక సలహా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన 9 మిషన్లలో deep ocean mission కూడా ఒకటి. సముద్ర గర్భంలో ఖనిజాల అన్వేషణతో పాటు, సముద్ర జలాల నుంచి మంచి నీరు వెలికి తీయడం కూడా ఈ మిషన్ లక్ష్యాల్లో ఒకటి. సముద్రయాన్ యాత్ర ద్వారా సముద్ర గర్భంలో ఆరు కిలోమీటర్ల లోతు ప్రయాణించేందుకు భారత్ ప్రయత్నించనుంది.

NES ON AIR

**NEW SHAH - AMARNATH YATRA:** నరేంద్ర మోడీ ప్రభుత్వం సృజనాత్మక పద్ధతుల ద్వారా ఉగ్రవాదాన్ని నిర్మూలించి ఉదాహరణగా నిలుస్తుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. న్యూఢిల్లీలో నిన్న ఒక ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన అన్ని భద్రత సంస్థలు ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని సమన్వయంతో పనిచేసే సకాలంలో త్వరితగతిన స్పందన ఇచ్చేలా చూడాలని చెప్పారు . జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదంపై పోరాటం నిర్ణయాత్మకమైన దశకు చేరుకుందని ఆయన అన్నారు . జమ్మూ కాశ్మీర్లో అంతకుముందు వ్యవస్థీకృత ఉగ్రవాదం భారీ స్థాయిలో ఉండగా ఇప్పుడు కేవలం ఒక పరోక్ష యుద్ధానికి తగ్గిపోయిందని ఇటీవల జరిగిన సంఘటనలు రుజువు చేస్తున్నాయని హోం మంత్రి అన్నారు . భద్రత సంస్థల మధ్య సమన్వయం ఉండాలని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో భద్రత సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆయన సూచించారు. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానాన్ని అనుసరించాలని అంటూ ఆయన జమ్మూ కాశ్మీర్ నుంచి ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించి పారేసేంత వరకు ప్రభుత్వం విశ్రమించబోదని అన్ని ప్రయత్నాలు చేస్తుందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్ పాలన యంత్రాంగం భద్రత దళాల కృషి వల్లే లోక్సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారని , ఈసారి రికార్డ్ స్థాయిలో ఓటర్లు ఆ రాష్ట్రంలో

తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. జమ్ము కాశ్మీర్లో భద్రత పరిస్థితి తో పాటు అమర్నాథ్ యాత్ర ఏర్పాట్లను కూడా అమిత్ షా ఈ సమావేశంలో సమీక్షించారు. వార్షిక అమర్నాథ్ యాత్ర ఈనెల 29వ తేదీన ప్రారంభమై ఆగస్టు 19వ తేదీ వరకు కొనసాగుతుంది.

NEWS ON AIR

**MEA PAWAN KAPOOR:**

రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి చర్చలు దౌత్య పద్ధతుల ద్వారా శాంతియుతమైన పరిష్కారం కనుగొనాలని మన దేశం మళ్లీ అభిప్రాయం వ్యక్తం చేసింది . విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో పశ్చిమ వ్యవహారాల కార్యదర్శి పవన్ కపూర్ స్విట్జర్ లాండ్ లోని బర్గెన్ స్టాక్ లో జరిగిన ఉక్రెయిన్ లో శాంతి , సాధన శిఖరాగ్ర సదస్సులో పాల్గొని ప్రసంగించారు . ఈ సదస్సు నిన్న ముగిసింది . భారత ప్రతినిధి బృందం ప్రారంభ ముగింపు సమావేశాలకు హాజరైందని అయితే ఈ సదస్సులో ఏ ఒక్క పక్షాన్ని సమర్థిస్తూ ఎటువంటి ప్రకటన చేయలేదని మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

NEWS ON AIR

**NEET:**

వైద్య విద్య కోర్సులో ప్రవేశాలకు ఉద్దేశించిన నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు తెలిస్తే జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ లో బాధ్యులైన అధికారులను విడిచి పెట్టే ప్రసక్తి లేదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు . ఒడిశాలోని సంబల్పూర్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన రెండు చోట్ల ఈ నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు తెలియవచ్చిందని చెప్పారు . ప్రభుత్వం ఈ విషయంలో ఆందోళన చెందుతుందని , దీనికి బాధ్యులైన వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని ఆయన చెప్పారు . విద్యార్థులు , తల్లిదండ్రులకు హామీ ఇస్తూ ధర్మేంద్ర ప్రధాన్ సుప్రీంకోర్టు సిఫారసు మేరకు 1,563 మంది అభ్యర్థులకు మాత్రం రీటెస్ట్ నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు . అయితే జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో ఇంకా మెరుగుదల రావలసిన అవసరం ఉందని విద్యా మంత్రి అంగీకరించారు.

NEWS

**ID-UL-ZUHA:**

ఈరోజు బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ ఉల్ అజా పండుగ త్యాగానికి సంకేతం అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక సామరస్యం సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని అంటూ రాష్ట్రపతి మానవాళికి నిస్వార్ధంగా సేవ చేయాలని పండగ సంకేతాన్ని ఇస్తుందని అన్నారు.

NEWS ON AIR

**FLIGHT LAUNCH:**

భారత, కంబోడియా దేశాల మధ్య తొలిసారిగా విమాన సేవను నిన్న ప్రారంభించారు . కంబోడియా ఉప ప్రధానమంత్రి నేత్ సవో ఇన్ , భారత రాయబారి దేవయాని కోబ్రా గాడే సంయుక్తంగా ఈ విమాన సేవను ప్రారంభించారు . మొదటిసారిగా రెండు దేశాల మధ్య పర్యాటక సంవత్సరం జరుపుకుంటున్నామని దీనివల్ల పర్యాటకం , ప్రజాసంబంధాలు పెరుగుతాయని కంబోడియాలో భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. భారత్ నుంచి కంబోడియాకు నేరుగా విమాన సేవ ప్రారంభించడం చారిత్రాత్మకమైన క్షణమని అంటూ భారత్ ఆక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా ఈ విమాన సేవను ప్రారంభించారని చెప్పారు. రెండు దేశాల రాజధానుల మధ్య ఈ విమాన సేవను కంబోడియా జాతీయ విమానయాన సంస్థ కంబోడియా ANGKOR ఎయిర్ వారానికి నాలుగు సార్లు నడుపుతుంది.

NEWS ON AIR

**DAY VP-PRERNA STHAL:** పార్లమెంట్ భవన సముదాయంలో కొత్తగా నిర్మించిన ప్రేరణ స్థలాన్ని ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కడ్ నిన్న ప్రారంభించారు . రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ నారాయణ సింగ్ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు , అశ్వని వైష్ణవ్, అర్జున్ రామ్ మేఘావాల్, ఎల్ మురుగన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాజ్యసభ , లోక్సభ సభ్యులు అనేక మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గొప్ప నాయకులు , స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు ఒకే చోట నివాళి అర్పించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ప్రేరణ స్థలాన్ని ఉప రాష్ట్రపతి ప్రారంభించడంతో ఇకపై నాయకులు , సందర్శకులు, వివిధ మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు ఏర్పాటు జరిగింది. ఈ మహనీయుల జీవిత గాథలను సందేశాలను సందర్శకులకు నూతన సాంకేతిక , పరిజ్ఞానం ద్వారా అందుబాటులో ఉంచనున్నారు. దేశంలో గొప్ప విప్లవకారులు , ఆధ్యాత్మికవేత్తలు , సాంస్కృతిక నాయకులు మొదలైన వారి విగ్రహాలు ఒకే చోట ఉండాలన్న లక్ష్యంతో ప్రేరణ స్థలాన్ని నిర్మించినట్లు లోక్సభ స్పీకర్ ఓమ్ బిర్లా తెలియజేశారు.

NEWS ON AIR

**PM-MANN KI BAAT:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , తన భావాలను దేశ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 111వ ఎపిసోడ్ ఈ నెల 30వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇదే తొలి మన్ కీ బాత్ కార్యక్రమం. ప్రజలు తమ సలహాలు , సూచనలను ఈ నెల 28 లోగా టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800కు ఫోన్ చేసి గాని, నరేంద్ర మోదీ యాప్- మై గౌవ్ ఫోరమ్, ఇతర వేదికల ద్వారా తెలియజేయవచ్చు.

NSD

**WOMEN CRICKET:**

మహిళ క్రికెట్లో భారత సౌతాఫ్రికా దేశాల మధ్య మూడు మ్యాచ్ల వన్డే క్రికెట్ సిరీస్ లో మొదటి మ్యాచ్ లో భారత్ 143 పరుగుల తేడాతో విజయం సాధించింది. బెంగళూరులో నిన్న జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచిన భారత జట్టు ముందు బ్యాటింగ్ చేసి , 266 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. బదులుగా సౌత్ ఆఫ్రికా జట్టు 122 పరుగులకే అల్ అవుట్ అయింది. భారత జట్టులో స్మృతి మంధన 117 పరుగులు చేయడం విశేషం. 3 వన్డే మ్యాచ్ లతో పాటు సౌత్ ఆఫ్రికా మహిళల క్రికెట్ జట్టు ఒక టెస్ట్ మ్యాచ్ లోను మూడు టి20 మ్యాచ్ లోను భారత జట్టుతో తలపడుతుంది.

NSD

**DEEP SEA MISSION**

Minister of State (Independent Charge) for Earth Sciences Dr Jitendra Singh has said that India is set to be the 6th country to have its own Deep Sea Mission. Dr Singh said this while chairing a meeting to discuss the 100-day Action Plan of the Ministry of Earth Sciences in New Delhi. During the meeting, Dr Singh expressed pride and happiness on the progress of the Deep Sea mission and India being among the very few nations to achieve this feat. He asked institutes to focus on achieving a resilient blue economy to empower people dependent on the ocean and its energy for livelihood. On drawing the contours of the deep sea mission, he said that the mission is not limited to mineral exploration but the development of ocean sciences, exploration of flora and fauna and conservation of marine biodiversity among others.

**AMIT SHAH**

Union Home Minister Amit Shah has said, Narendra Modi government is committed to set an example by cracking down on terrorists through innovative means. Chairing a high level meeting to review the security situation in Jammu and Kashmir in New Delhi on Sunday, he directed all security agencies to work in a mission mode and ensure quick response in a coordinated manner. He highlighted that the fight against terrorism in Jammu and Kashmir is in its decisive phase. Mr Shah added that recent incidents show that terrorism has been forced to shrink from highly organized acts of terrorist violence to a mere proxy war.

The Home Minister emphasised on seamless coordination amongst the security agencies, identifying vulnerable areas and addressing the security concerns of such areas. Mr Shah also appreciated security agencies and Jammu and Kashmir administration for successful conduct of Lok Sabha elections, which witnessed record voter turnout in Jammu and Kashmir. The Home Minister also reviewed the preparedness for the Amarnath Yatra. The annual yatra is set to begin from the 29th of this month and will continue til the 19th of August.

**MEA PAVAN KAPOOR**

India has emphasized a lasting and peaceful resolution to the Russia-Ukraine conflict through dialogue and diplomacy. Secretary (West) of the Ministry of External Affairs, Pavan Kapoor, represented India at the two-day Summit on Peace in Ukraine at Burgenstock in Switzerland, which concluded today. The External Affairs Ministry stated that the Indian delegation attended the Opening and Closing Plenary Sessions of the Summit. However, New Delhi did not associate itself with any communique or document emerging from this Summit. The Ministry further clarified that India's participation in the Summit and preceding NSA/Political Director-level meetings based on Ukraine's Peace Formula aligns with its consistent approach to facilitate a lasting and peaceful resolution to the conflict through dialogue and diplomacy. India continues to believe that such a resolution necessitates sincere and practical engagement between the conflicting parties. India will continue its engagement with all stakeholders and both parties involved to contribute earnestly to efforts aimed at achieving early and enduring peace.

**NEET**

Union Education Minister Dharmendra Pradhan said that no officials of National Testing Agency (NTA) will be spared if they are found guilty of irregularities in the conducting of this year's National Eligibility-cum-Entrance Test (NEET) exam. Speaking to media persons at Sambalpur in Odisha, he said, some irregularities have come to light in two places. The government is concerned about this, and no culprit will be spared. Assuring students and parents, Mr. Pradhan said, on the recommendation of the Supreme Court, an order has been given for a re-test of 1,563 candidates. The Union Education Minister, however, said that a lot of improvement is required in the NTA.

**ID-UL-AZHA**

President Droupadi Murmu has greeted the people on the eve of Id-Ul-Azha. In her message, the President said, the holy festival of Id-Ul-Azha is a symbol of renunciation and sacrifice. President Droupadi Murmu has greeted the people on the eve of Id-Ul-Azha. In her message, the President said, the holy festival of Id-Ul-Azha is a symbol of renunciation and sacrifice. The President said, the festival gives the message of love, brotherhood, and social harmony. President Murmu said this festival inspires people to engage in selfless service to humanity.

**FLIGHT LAUCHNED:**

The first-ever direct flight between India and Cambodia was launched on Sunday. The flight was officially inaugurated by Deputy Prime Minister of Cambodia Neth Savoeun and the Indian Ambassador to Cambodia Devyani Khobragade. In a social media post, the Indian Embassy in Cambodia said, this

move marks the start of the first Tourism Year and will boost tourism and people-to-people connections. The Embassy hailed the development as a historic moment, citing India's Act East Policy. The flight between the two capitals will be operated four times a week by Cambodia's national flag carrier Cambodia Angkor Air.

**PRERNA STHAL**

Vice President and Chairman of Rajya Sabha, Jagdeep Dhankhar inaugurated the newly constructed Prerna Sthal in the Parliament House complex on Sunday evening. The Prerana Sthal has been developed in such a way that the visitors to the Parliament complex could easily see the statues of great leaders and freedom fighters at one place. Arrangements are also being made to provide detailed information to the visitors through modern technology regarding the lives and contributions of these freedom fighters. Talking to reporters after inaugurating the Prerna Sthal, Mr Dhankhar said, this place is motivational and inspirational. Lok Sabha Speaker Om Birla said, the Prerna Sthal will keep inspiring the future generations. Vice President Dhankhar, Lok Sabha Speaker Om Birla, Rajya Sabha Deputy Chairman Harivansh Narayan Singh, Union Ministers Kiren Rijiju, Ashwini Vaishnaw, Arjun Ram Meghwal and L Murugan present on the occasion, paid tributes to the great leaders and the freedom fighters.

**MANN KI BAAT:**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashwani on the 30th of this month. It will be the 111th episode of the monthly radio programme and

the first to be aired after Mr Modi's re-election as the Prime Minister for the third consecutive term. People can submit their ideas and suggestions for the upcoming programme through the toll free number 1800-11-7800. People can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. All suggestion for the upcoming episode will be accepted till the 28th of this month.

The Mann Ki Baat programme will be broadcast on the entire network of Akashwani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CRICKET:**

In Women's Cricket, India defeated South African team by 143 runs in the first of the three-match ODI series in Bengaluru. Playing first India set a target of 266 runs for the visitors. In reply South Africa were bowled out for a paltry 122 runs. Sune Luud top scored with 33 runs. For India, Asha Sobhana took four wickets. Earlier, the Harmanpreet Kaur led Women in Blue, made 265 for 8 in their alloted 50 overs against the Laura Wolvaardt led team. India's star opener Smriti Mandhana hit 117 runs.